కవర్ స్టోరీ

# ఆమెకే.. ఎందుకిలా?



మాతృత్వం ఓ వరం. పునఃసృష్టి చేయగలిగే దైవత్వం. అలాంటి మాతృమూర్తి కడుపులో బిడ్డ పడగానే మనసులో కలవరం పుడుతోంది. పుట్టేది మగపిల్లవాడైతే ఫర్వాలేదు. ఆడపిల్లయితే? కొన్ని నొసళ్లు ముడిపడతాయి, కొన్ని విరుపులు వినపడతాయి, కొన్ని చేతలు బాధపెడతాయి. కడుపులో బిడ్డ ఆడపిల్లని తెలియగానే అబార్షన్ చేయించే రోజులు పోయి ఉండవచ్చు, పురిట్లోనే బాలికలను గొంతుపిసికిన రోజులు మారి ఉండవచ్చు. ఇప్పటికీ... పేద, మధ్యతరగతి ఇళ్లల్లో ఆడపిల్ల పుట్టగానే ఏదో కలవరం. కాసేపు ఆ ఇంటి పరిస్థితులు కూడా దాటామే అనుకుందాం. బయట కనిపించని సవాలక్ష వివక్షలు ఉన్నాయి. ఆహారం, విద్య, వైద్యం, తాగునీరు... లాంటి మౌలిక సదుపాయాలు లేని చోట ఎక్కువగా నష్టపోయేది మహిళలే. కార్పొరేట్ నిచ్చెనలో సీఈఓ స్థాయికి చేరుకోలేనిది మహిళలే! ఆఖరికి తమపై నేరం జరిగితే... మహిళలపైనే నిందలు. వరకట్నం నుంచి అరబ్ షేక్‌లతో వివాహాల వరకూ అన్ని దురాచారాల్లోనూ బాధితులు మహిళలే. అదృష్టం ఏమిటంటే... ఈ వివక్షకు పరిష్కారం మన చేతల్లోనే ఉంది. మన దృక్పథంలో మార్పు, మన పెంపకంలో సమానత్వం, మన ఆడపిల్లలకు ధైర్యం... కల్పించగలిగితే ఒకే ఒక్క తరంలో మార్పు సాధ్యమే! మహిళ అని తక్కువగా చూసిన నరకాసురుని వధించిన ఈ దీపావళి వేళను, ఓ సీతమ్మను గౌరవంగా ఇంటికి తెచ్చుకున్న ఈ ఆనందహేళను... మహిళా సాధికారతను తలుచుకునే సందర్భంగా మార్చుకుందాం. కనిపించని వివక్షను గుర్తించి ఓడించేద్దాం!

... ✍ కె.సహస్ర